కబ్జాలకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

అధికారులకు ఫిర్యాదు చేసిన నాయకులు

మణికొండ, జనవరి 30: వందల కోట్ల విలువజేసే సర్కారు భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఖానాపురం గ్రామస్తులు నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణను కలిసి విన్నవించారు. ఖానాపురం గ్రామ సర్వే నంబర్ 65లోని సర్కారు భూమిని కబ్జా చేసేందుకు చాలా మంది యత్నిస్తున్నారంటూ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్, ఆలయ కమిటీ చైర్మన్ కె.వెంకటేశ్ యాదవ్ నేతృత్వంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

గోషామహల్‌లో..

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని.. ప్రభుత్వ భూమిని కాపాడాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ అధికారులను కోరారు. జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బాలయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం జ్ఞాన్‌బాగ్ కాలనీలోని ప్రభుత్వ కమ్యూనిటీ హాల్‌కు చెందిన భూమిలో కొందరు స్థానికులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌లకు కూడా వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

జస్టిస్ చంద్రయ్య తదితరులతో రెడ్‌క్రాస్ సికింద్రాబాద్ డివిజన్ కన్వీనర్ అయూబ్ ఖాన్, ప్రతినిధి వీరమణి

ముగిసిన అవగాహన సదస్సు

జూబ్లీహిల్స్, జనవరి 30: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సు మంగళవారంతో ముగిసింది. బేగంపేటలోని జీవన్‌జ్యోతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జస్టిస్ చంద్రయ్య, నేషనల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి హాజరయ్యారు. రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ కన్వీనర్ అయూబ్ ఖాన్, ప్రతినిధులు వీరమణి తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తట్టుకోలేక..

బడంగ్‌పేట, జనవరి 30: బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తున్న యువతిపై యజమాని లైంగిక దాడికి యత్నించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆ యువతి శానిటైజర్ తాగి మరణించింది. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం.. టీచర్ కాలనీలో ఉన్న డిబాబ్ బ్యూటీ పార్లర్‌లో సంతోష్‌నగర్‌కు చెందిన 18 ఏండ్ల యువతి గత ఆరు నెలలుగా పనిచేస్తున్నది. పార్లర్ యజమాని మురళీ కన్ను ఆ యువతిపై పడింది. యజమాని మురళి సోమవారం మధ్యాహ్నం యువతిపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో ఆ యువతి అక్కడే శానిటైజర్ తాగి, అస్వస్థతకు గురైంది. విషయం తెలుసుకున్న యువతి తల్లి ఘటనా స్థలానికి వచ్చి.. బాధిత యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్యం కొంత కుదుట పడగానే ఇంటికి తీసుకెళ్లారు. మంగళవారం ఉదయం యువతి ఆరోగ్యం క్షీణించడంతో స్థానిక ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించింది. యువతి మృతికి బ్యూటీ పార్లర్ మురళీ కారణమంటూ బంధువులు, స్థానికులు టీచర్ కాలనీ వద్ద ఆందోళనకు దిగారు. మురళి కారణమని పేర్కొంటూ యువతి తల్లి కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మీర్‌పేట పోలీసులు మురళిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. దర్యాప్తు ఆధారంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన నిందితులు

సూరారంలో కోడి పందాలు

పలువురిని అరెస్టు చేసిన పోలీసులు

రూ.21,550 నగదు, పందెంకోళ్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

దుండిగల్, జనవరి 30: గుట్టుచప్పుడు కాకుండా ఫారెస్టులోని ఆక్సీజన్ పార్కు సమీపంలో కోడి పందాలు ఆడుతున్న 13 మందిని సూరారం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల అపురూపకాలనీ, సురారం బస్తీకి చెందిన మాజీ ఉద్యోగి వేముల గోపాలకృష్ణ, ఈడుపుగంటి సత్యనారాయణ, సురేశ్, విజయ్‌కుమార్, వెంకటసత్యనారాయణ, హేమకుమార్, బాలం మునీశ్వర్, వీరవెంకటప్రసాద్, పల్లా రమేశ్, అన్నవరం వీరరాఘవులు, కట్టనాగరాజు, అట్టిపట్టి అనిల్‌కుమార్, బాలం అప్పారావు కలిసి కోడిపందాలు ఆడుతున్నట్లు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులకు రెండురోజుల కిందట సమాచారం అందింది. దీంతో సూరారం పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.21,550 నగదుతో పాటు పందెం కోళ్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.



సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల యూనియన్ ప్రతినిధులు

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన యూనియన్ ప్రతినిధులు

సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.రాజేందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇంటింటికీ చెత్త సేకరణ చేసే స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలని, కార్మికులకు బీమా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కాట్రావల్ గోపాల్ నాయక్, హంసరాజు, అర్జున్, శేఖర్, పరశురాం, మచ్చగిరి, మహానంది, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

బీసీల డిమాండ్‌లను అమలు చేయాలి : ఆర్.కృష్ణయ్య

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన బీసీల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్.కృష్ణయ్య కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ యువజన అధ్యక్షుడు గువ్వల భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధిని కొనసాగించాలి

- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బార్ కౌన్సిల్ సభ్యులు

నాంపల్లి కోర్టులు : తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం వంద కోట్లు విడుదల చేసిందని, యథావిధిగా వంద కోట్లను సంక్షేమ నిధికి అందజేయాలని కోరుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డితో పాటు సభ్యులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, వినతి పత్రం సమర్పించారు. సీఎంను కలిసిన వారిలో బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి, కొండారెడ్డి, మోహన్‌రావు, జి.రామారావు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

★Invictus BPO Services is hiring Telecallers who are fluent in Telugu. Salary range is 11000 to 12000. No Sales, No Target. Please Contact: HR at 9381839005. NT-46926

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319428-All

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు "లేడీ టెలికాలర్స్" కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం॥లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

EDUCATION

★L.B. నగర్ నుండి హయత్‌నగర్ వరకు రన్నింగులో గల స్కూల్స్ లీజుకు/కొనుటకు కావలెను. సంప్ర: 8639545438. NT-319676

SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Chaitanyapuri, Next to Chaitanyapuri P.o., Dilsukhnagar, call: 8978705857, 9581455855. NT-319675

CHANGE OF NAME

★I, KALERU PADMA, W/o. Kaleru Venkatesham, R/o. H.No. 2-3-18/12, Tulsi Nagar Colony, Golnaka, Hyd-500 013, TS. In My Passport My Name has been mentioned as KALERU PADMASREE. But My Correct Name is KALERU PADMA. NT-319819

LOST

★I, BATHULA NIKHITHA, D/o. Bathula Narsimha, R/o. 2-2, Bairagiguda, Rajenderanagar, R.R. Dist., TS-075, Passport bearing No. V5195784, the Original Passport which has been Lost while travelling from Suncity to Bairagiguda. If found, pls. Contact me: 9346390314. NT-319678

★I, PRAVEEN KUMAR V, Residing at 305, Gautami Iconia, Babukhan Lane, Gachibowli, Hyderabad. Lost My Passport (PP No: V5851977) from My Pocket while travelling on bike Near AIG Hospital. Please Contact: 9152191662. NT-319357

★I, KANDULA RAVIKANTH, S/o. Kandula Rajamallu, R/o. 8-71/2, L.B. Nagar, Bhupalpally Jayashankar 102. Lost Original ICICI Bank Identity Card No. 2357962 of Bhupalpally Branch has been Lost, while he was proceeding to Gorlaveedu Village from Bhupalpally. If found, pls. Contact Ph: 9052236689. NT-319679

★I, ZOHRA MUSTAFA JOHAR, W/o. Late Mustafa Mulla Hussain Bhai Johar, R/o. P#11, Balaji Enclave, Transport Road, Secunderabad. Lost the Original Sale Deed No. 5106/1999. Anyone who finds, please Call on: 7981461231 / 9840369905. NT-319820

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

ఆన్‌లైన్‌లో, మెసేజ్‌పంపం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777806 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205 | L.B.నగర్, మన్సూరాబాద్ : 9182777209 | ఎల్‌బీ నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | వనస్థలిపురం, హయత్‌నగర్ : 9182777202

కోకాపేటలో గంజాయి చాక్లెట్లు

మణికొండ, జనవరి 30: గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మంగళవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. ఈఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కోకాపేటలోని ఓ అపార్టుమెంట్‌లో కార్మికులకు గంజాయి చాక్లెట్లను విక్రయిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు ఒడిశాకు చెందిన సోమ్య రాజన్(32)ను పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 40 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

గచ్చిబౌలిలో..

శేరిలింగంపలి: గంజాయి చాకెట్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని యాంటి నార్కోటిక్, గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 560 గంజాయి చాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అసొం రాష్ట్రానికి చెందిన హిలాలుద్దీన్ ముజాందార్ కొంతకాలం క్రితం నగరానికి వచ్చి, నానక్‌రాంగూడలో పాన్ షాపు నిర్వహిస్తున్నాడు. స్థానికంగా గంజాయికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని.. లక్నో నుంచి ఆన్‌లైన్‌లో గంజాయి చాకెట్లు హైదరాబాద్‌కు తెప్పించి.. విక్రయిస్తున్నాడు. సమాచారం మేరకు హిలాలుద్దీన్ ముజాందార్ పాన్‌షాపుపై పోలీసులు దాడి చేసి, 560 గంజాయి చాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

వారికి యూనియన్‌తో సంబంధం లేదు..

సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘం వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ (గుర్తింపు సంఘం) సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్లు రాజిరెడ్డి, జహంగీర్‌లను యూనియన్ పదవులను నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ వ్యతిరేక, అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగా వీరిని యూనియన్ నుంచి తొలగిస్తున్నామని, వీరిద్దరితో యూనియన్‌కు ఎలాంటి సంబంధం ఉండదన్నారు.

నగరంలో 53 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సిటీబ్యూరో, జనవరి 30 (నమస్తే తెలంగాణ): నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 53 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ మంగళవారం పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్‌లు పొందిన ఇన్‌స్పెక్టర్లు వెంటనే బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ బదిలీలలో కొందరు ఇన్‌స్పెక్టర్లు ఇతర జోన్ల నుంచి సిటీకి, సిటీ నుంచి ఇతర జోన్లకు బదిలీ అయ్యారు. కాగా, ఎస్‌హెచ్‌ఓలు, డీఐలతో పాటు ట్రాఫిక్, ఎస్బీ, సీసీఎస్,సైబర్ క్రైం తదితర విభాగాల్లో ఈ బదిలీలు జ రిగాయి.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆటో యూనియన్ ప్రతినిధులు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జనవరి 30: ఆటో కార్మికులు నెల రోజులుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. మంగళవారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని మల్లాపూర్ డివిజన్ బీఆర్‌టీయూ ఆటోయూనియన్ ప్రతినిధులతో ఎమ్మెల్యే కలిశారు. ఆటోవాలాల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మల్లాపూర్, మీర్‌పేట- హెచ్‌బీకాలనీ డివిజన్ల కార్పొరేటర్లు పి.దేవేందర్‌రెడ్డి, జె.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆటో యూనియన్ ప్రతినిధులు పవన్, రామాంజనేయులు, రమేశ్, బాలకృష్ణ, శ్రీనివాస్, సాయికిరణ్ పాల్గొన్నారు.

వాచ్‌మన్ దారుణ హత్య

పాక్షికంగా కాలిన మృతదేహం లభ్యం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, క్లూస్ టీమ్

హయత్‌నగర్, జనవరి 30 : అనుమానాస్పద స్థితిలో ఓ వాచ్‌మన్ దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహం పాక్షికంగా కాలిపోయి ఉంది. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ నిరంజన్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన నందిపాటి నర్సయ్య (55), ముత్తమ్మ దంపతులు. వీరికి ఐదుగురు కూతుళ్లు. ఏడాది కిందట బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన నర్సయ్య దంపతులు, కుమార్తెతో కలిసి తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామం శివసాయిరాంనగర్ కాలనీలో ఉంటూ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ముత్తమ్మ, ఆమె కూతురు కూలీ పనులు చేస్తున్నారు. సోమవారం కూడా తల్లి కూతుళ్లు పనులకు వెళ్లి రాగా.. ఇంటి వద్ద ఉన్న నర్సయ్య కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా దొరకలేదు. మంగళవారం మధ్యాహ్నం హయత్‌నగర్ శివారు ప్రాంతంలోని హిందూ శ్మశాన వాటిక సమీపంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం పాక్షికంగా కాలిపోయి ఉన్నట్లుగా స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్, క్లూస్‌టీమ్ కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తలపై గాయాలు కనిపించాయి. గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి, మృతదేహాన్ని కాల్చివేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి భార్య ముత్తమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాడ్లతో కొట్టుకున్నరు

కోర్టులో పెండింగ్‌లో ఉన్న భవనం ఆక్రమణ

నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు

బంజారాహిల్స్, జనవరి 30: కోర్టులో అనేక రకాలైన వివాదాల్లో ఉన్న భవనం వద్దకు పట్టపగలే కర్రలు, రాడ్లతో వచ్చి వీరంగం సృష్టించి, దౌర్జన్యంగా స్థలాన్ని ఆక్రమించుకున్న వ్యక్తులపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని ఉమెన్ కో ఆపరేటివ్ సొసైటీలో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారి మారం సురేశ్ రెడ్డి 2017లో ఫిలింనగర్ రోడ్ నం. 1లోని ప్లాట్ నంబర్ 5(సి)లో ఉన్న భవనాన్ని కృష్ణమూర్తి అనే వ్యక్తి వద్ద నుంచి లీజుకు తీసుకున్నాడు. సమారు కోటిన్నర ఖర్చు పెట్టి.. దానిలో హైదరాబాద్ వైన్‌మార్ట్ అనే సంస్థతో వైన్‌షాపును ఏర్పాటు చేశాడు. కాగా, అప్పటికే ఓ బ్యాంకులో రుణం తీసుకున్న కృష్ణమూర్తి చెల్లింపులో విఫలమయ్యాడు. భవనంలోని జీ ప్లస్ 1ను లీజుకు తీసుకున్న సురేశ్ రెడ్డి కోర్టును ఆశ్రయించడంతో అతడికి అనుకూలంగా 2018లో ఇన్‌జెక్షన్ ఆర్డర్ వచ్చింది. రెంట్ కంట్రోల్ కోర్టుతో పాటు పలు కోర్టుల్లో ఇదే విషయంపై పలు రకాలైన కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో తాను కృష్ణమూర్తి వద్ద భవనాన్ని కొనుగోలు చేశానంటూ గత ఏడాది మే నెలలో రాయలసీమకు చెందిన రామకృష్ణ చౌదరి అనే వ్యక్తి వచ్చి.. సురేశ్‌రెడ్డిని ఖాళీ చేయాలని బెదిరింపులకు దిగడంతో అతడిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం రామకృష్ణ చౌదరితో పాటు సుమారు 30 మంది భవనం వద్దకు వచ్చి వీరంగం సృష్టించారు. కర్రలు, రాడ్లతో హైదరాబాద్ వైన్ మార్ట్ పేరుతో ఉన్న బోర్డులను ధ్వంసం చేశారు. అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు సురేశ్ రెడ్డి వద్ద పనిచేస్తున్న సంజీవ్ అనే వ్యక్తితో పాటు మరి కొంతమందిని బెదిరించి బయటకు పంపించి వేశారు. కొంత మంది లోనికి వెళ్లి కౌంటర్ వద్ద ఉన్న సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్‌లను ఎత్తుకెళ్లారు. పట్టపగలు ఫిలింనగర్ ప్రధాన రహదారిపై ఆరగంట పాట